వెన్నుపోటు చంద్రబాబు నైజం

- నమ్మి ఓటేసిన పాపానికి ప్రజలను మోసం చేసిన కూటమి
- ఏడాదిగా విధ్వంస పాలన
- సంక్షేమాన్ని విస్మరించి రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు
- వెన్నుపోటు దినం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



కావలిలో వైఎస్సార్‌సీపీశ్రేణులు, ప్రజలతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి(జలదంకి): వెన్నుపోటు చంద్రబాబు నైజమని, సూపర్‌సిక్స్ హామీలను నమ్మి ఓటేసిన పాపానికి వాటిని అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచాడని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వెన్నుపోటు పొడవడాన్ని నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కావలిలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. పట్టణంలోని రామిరెడ్డి నివాసం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తొలుత బైక్‌ర్యాలీ నిర్వహించేందుకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రయత్నించగా కావలి పోలీసులు భారీ సంఖ్యలో మోహరించి అడ్డుకోవడంతో పాదయాత్రగా వెళ్లి నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీఓ వంశీకృష్ణకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం స్థానికంగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అన్ని వర్గాల ప్రజలు బాధితులుగా మారారన్నారు. ఎన్నికలకు ముందు సూపర్‌సిక్స్ హామీలను అమలు చేస్తామంటూ చంద్రబాబు, లోకేష్, పవన్‌కళ్యాణ్ అరచేతిలో వైకుంఠం చూపారన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకుని అధికారంలోకి రాగానే ఏరు దాటాక తెప్పను తగలేసినట్లు హామీలను గాలికొదిలేసి, రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో అరాచక పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి ప్రభుత్వ వైఫల్యాలపై ఎవరూ ప్రశ్నించకుండా భయపెట్టాలని చూస్తున్నారన్నారు. వీటన్నింటికీ భయపడేది లేదని, వారికి తిరిగి వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలకు మంగళం పాడిందన్నారు. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు రూ.20 వేలు, అమ్మకు వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు, ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500..ఇలా ఇచ్చిన అన్ని హామీలకు అతీగతి లేదన్నారు. ఉచిత బస్సు ఊసే లేదని,


ఆర్డీఓ వంశీకృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న రామిరెడ్డి, నాయకులు

ప్రతి ఇంటికి ఉద్యోగం లేదా నిరుద్యోగ భృతి నెలకు రూ. 3 వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు వాటి అమలుకు సంపద కావాలి, సంపద సృష్టించడం ఎలాగో చెప్పండి అని ప్రజలను చంద్రబాబు అడగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని నిలదీసేందుకు వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ, రూరల్, బోగోలు, దగదర్తి, అల్లూరు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

ఓట్లు దండుకుని మోసం చేసిన కూటమి

- ఏడాదిలోనే ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ హామీల పేరుతో కూటమి నాయకులు ప్రజలను నమ్మించి ఓట్లు దండుకున్నారని, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా మోసం చేశారని, అందుకే ఏడాది పాలనలోనే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ అధిష్టానం పిలుపు మేరకు ఆత్మకూరులో మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. తొలుత మున్సిపల్ బస్టాండ్ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున ర్యాలీలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ లేకపోవడంతో ఏఓకు మేకపాటి, బొమ్మిరెడ్డి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు అలవాటేనన్నారు. 2014లో అబద్ధాలు చెప్పడంతో 2019లో ప్రజలు తిరస్కరించారని గుర్తుచేశారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం సాగిస్తూ తాను మారానని, సూపర్‌సిక్స్ హామీలను అమలు చేస్తానని ఊదరగొట్టడంతో ప్రజలు నమ్మి మరోమారు గెలిపించారని తెలిపారు. చంద్రబాబు తన వెన్నుపోటు నైజంతో ఏడాది గడిచినా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నమ్మిఓట్లేసిన ప్రజలను మోసం చేశారన్నారు. అభివృద్ధి పనులు


వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలతో కలిసి నిరసన ర్యాలీ చేపడుతున్న మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి, బొమ్మిరెడ్డి

చేయకపోగా రూ.1.50 లక్షల కోట్లు అప్పులు మాత్రం చేశారని దుయ్యబట్టారు. రెండో ఏడాదిలో కూడా ఇచ్చిన హామీలను నెరవేరుస్తారన్న నమ్మకం ప్రజలు కోల్పోయారన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చడమా లేదా ప్రజలకు క్షమాపణ చెప్పడమో చంద్రబాబు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలా చేయకపోతే తమ పార్టీ పోరాటాలు చేస్తూనే ఉంటుందన్నారు. జగనన్న ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చిన వాటిని ప్రైవేట్ పరం చేశారని విమర్శించారు. విద్యుత్ చార్జీలను 50 శాతం పెంచిన చంద్రబాబు ప్రజలకు ఏమి సమాధానం చెబుతారన్నారు. ఇలా ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చక ప్రజలను మోసం చేయడాన్ని వెన్నుపోటు అంటారని, దానినే తమ నాయకుడు ఎత్తిచూపుతున్నారని, రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చారన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఆదిశేషయ్య, మున్సిపల్ కమిటీ కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్లు చెన్ను వెంకటేశ్వరరెడ్డి, బీ మాలకొండారెడ్డి, బీ పిచ్చిరెడ్డి,


ఆర్డీఓ కార్యాలయ ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న విక్రమ్‌రెడ్డి, రాఘవేంద్రరెడ్డి

పులగం శంకర్‌రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి రమేష్‌రెడ్డి, ఎంపీపీలు బోయిళ్ల పద్మజారెడ్డి, పెయ్యల సంపూర్ణమ్మ, జెడ్పీటీసీలు పీ ప్రసన్నలక్ష్మి, పీర్ల పార్థసారథి, మోహన్‌రెడ్డి, రఘునాథరెడ్డి, బట్రెడ్డి జనార్దన్‌రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, కొల్లి దొరస్వామినాయుడు, కౌన్సిలర్లు స్వరూపరాణి, విజయజ్యోతి, గుడి సంధ్య, కోఆప్షన్ సభ్యుడు సందానీ, ఏ కోటిరెడ్డి, మైనార్టీ నాయకురాలు షేక్ పర్వీన్, రహీం, సయ్యద్ జమీర్, కల్పనారెడ్డి, హేమా, కవిత, గడ్డం శ్రీనివాసులురెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కొప్పోలు వెంకటేశ్వర్లు, టీ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

మర్రిపాడు: వెన్నవాడ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. డీసీపల్లి నుంచి వెన్నవాడ వైపు వస్తున్న , వెన్నవాడ నుంచి డీసీపల్లి వైపు వస్తున్న ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడ్ని 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు.

కిలో పొగాకు గరిష్ట ధర రూ. 280

కలిగిరి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో బుధవారం కిలో పొగాకు గరిష్టంగా రూ.280 ధర పలికింది. జనరల్ క్లస్టర్‌కు చెందిన రైతులు 541 బేళ్లను వేలానికి తీసుకురాగా, 427 బేళ్లను కొనుగోలు చేశారు. వేలంలో కిలో పొగాకుకు గరిష్టంగా రూ.280, కనిష్టంగా రూ.190, సరాసరిన రూ.238.49 ధర లభించిందని వేలం నిర్వహణాధికారి టీ ఇషాక్ స్వర్ణదత్ తెలిపారు.

మర్రిపాడు: డీసీపల్లి పొగాకు వేలం కేంద్రంలో బుధవారం 433 బేళ్లను విక్రయించినట్లు వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వేలానికి 563 బేళ్లు రాగా, 433 బేళ్లను విక్రయించామని చెప్పారు. వేలంలో కిలో పొగాకు గరిష్టంగా రూ.280, కనిష్టంగా రూ.190, సగటున రూ.235.05 ధర పలికిందని వివరించారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

ఉదయగిరి: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని స్టాక్ పాయింట్ నుంచి పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీని బుధవారం ప్రారంభించారు. తొలుత పట్టణంలోని పాఠశాలలకు సంబంధించి హెచ్‌ఎంలకు పాఠ్యపుస్తకాలను అందజేసినట్లు ఎంఈఓ-2 తోట శ్రీనివాసులు తెలిపారు. పాఠశాలల పునఃప్రారంభం రోజునే విద్యార్థులకు విద్యాకిట్లు అందజేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

సీతారామపురం: మండలంలోని రైతుసేవా కేంద్రాల్లో రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు ఏఓ చెన్నారెడ్డి బుధవారం తెలిపారు. మండలానికి మొదటి విడతగా 36 క్వింటాళ్లు జనుములు వచ్చాయని, కేజీ రూ.54.50కు అందజేస్తున్నామని వివరించారు. విత్తనాలు కావాల్సిన రైతులు రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డుతో వీఏఏలను సంప్రదించాలని సూచించారు.

పోలీసులకు సన్మానం



మర్రిపాడు : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న ఇద్దరు పోలీసులను ఎస్సై శ్రీనివాసరావు బుధవారం సత్కరించారు. ఏఎస్సై భాస్కర్, కానిస్టేబుల్ ప్రసాద్‌ను శాలువాలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాలాజీనగర్‌లో చోరీ

ఉదయగిరి: పట్టణంలోని బాలాజీనగర్‌లో మద్దా రవికుమార్ ఇంట్లో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి కప్ బోర్డులో ఉన్న రూ.12 వేల నగదు, రెండు సవర్ల బంగారు ఆభరణాలను చోరీ చేశాడు. ఉదయం ఇంట్లో చోరీ జరిగిందని గుర్తించిన రవికుమార్ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

మాయమాటలతో నమ్మించి నయవంచన

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి
- వెన్నుపోటు దినంలో కథంతొక్కిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు
- ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఫ్లకార్డుల ప్రదర్శన

ఉదయగిరి: ఎన్నికల సమయంలో చంద్రబాబు మాయమాటలను ప్రజలు నమ్మారని, ఎన్నికల హామీలను అమలు చేస్తారని భావించారని, కానీ ఓటేసిన పాపానికి ప్రజలకు వెన్నుపోటు పొడిచి ఆయన తన నైజాన్ని బయటపెట్టుకున్నారని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు ఉదయగిరిలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఉదయగిరి నియోజకవర్గంలోని 8 మండలాల నుంచి భారీ ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉదయం 10.30 గంటలకు ట్యాంక్‌బండ్ వద్దకు చేరుకున్నారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి రాజగోపాల్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ట్యాంక్‌బండ్ మీదుగా పంచాయతీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. సీఐ వెంకట్రావు ఆధ్వర్యంలో ఎస్సైలు ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాసులు, ఆదిలక్ష్మి, ఎం రఘునాథ్‌తో పాటు భారీ సంఖ్యలో పోలీసులను మోహరించారు. పంచాయతీ బస్టాండ్ సెంటర్‌లో ముఖ్యనేతలు ప్రచార రథంపై నుంచి మాట్లాడేందుకు ప్రయత్నించగా పోలీసులు నిరాకరించారు. దీంతో పార్టీ నేతలు పోలీసులతో మాట్లాడి కొన్ని షరతులతో మాట్లాడే


ఉదయగిరిలో ఫ్లకార్డులను ప్రదర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు


డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

అవకాశం కల్పించారు. బాణసంచా కాల్చేందుకు సైతం అనుమతించలేదు. బాణసంచా కాల్చారని ఓ కార్యకర్తపై కేసు నమోదు చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఉపతహసీల్దార్ షాజీయాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం రాజగోపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. సూపర్‌సిక్స్ హామీలతో జనాన్ని బోల్తా


ప్రచారరథంకు అనుమతి నిరాకరణతో పోలీసులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కొట్టించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వైఫల్యాలు, అక్రమాలను ప్రశ్నించకుండా రెడ్‌బుక్ రాజ్యాంగంతో వైఎస్సార్‌సీపీ శ్రేణులపై తప్పుడు కేసులను బనాయిస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేయాలని చూస్తోందన్నారు. ఏడాది పాలనలో సామాన్య ప్రజల మాన,ప్రాణాలకు సైతం రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

అనుమసముద్రంపేట: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని బుధవారం నిర్వహించారు. 1982 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు సుమారు 40 మందితో పాటు 1984,1985,1988 సంవత్సరాల్లో పదోతరగతి చదివిన మరికొందరు ఒకరినొకరు కలుసుకుని గత స్మృతులను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు తెలుగు ఉపాధ్యాయిని బుజ్జమ్మ, సైన్స్ ఉపాధ్యాయుడు దేవసహాయాన్ని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. హైదరాబాద్‌లో స్థిరపడిన మధు, భాగ్య దంపతులు ఉపాధ్యాయిని బుజ్జమ్మకు పట్టు



వస్త్రాలతో సన్మానించారు. నాగిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, రేణుక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థి, ప్రస్తుత ఏఎస్‌పేట ఎంపీడీఓ ప్రసన్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ



అల్లూరు : మండలంలోని గొల్లపాళెం బాలల ఆశ్రమంలోని బాలలకు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన సతీమణి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం విద్యాసామగ్రి పంపిణీ చేశారు. తొలుత భారీ కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. మధ్యాహ్నం బాలలకు అన్నదానం చేశారు. ఆశ్రమ నిర్వాహకుడు శరత్‌చంద్ర, వైఎస్సార్ సీపీ నాయకులు నీలం సాయికుమార్, బీద రమేష్‌బాబు, చెంతాటి కరుణాకర్, మేడా మాధవ్, శ్రీహర్ష, శివ, కామేశ్వరరావు, నరసింహారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో చేర్పించండి

చేజర్ల(ఆత్మకూరు): చేజర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేజర్లలోని పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల తల్లిదండ్రులను కలుసుకుని తమ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. పిల్లలను చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు.

వెంగమాంబ దేవస్థానం పరిశీలన



దుత్తలూరు: నర్రవాడలోని వెంగమాంబ పేరంటాలు దేవస్థానాన్ని దేవాదాయ శాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. ఆలయ అభివృద్ధి, మహాప్రాకారం నిర్మాణానికి సంబంధించి విజయవాడకు చెందిన అధికారులు, సహాయ స్థపతులు దేవస్థానంలో ఉన్న ప్రస్తుత నిర్మాణాలు, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్‌ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీవీఆర్ శేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే గంగయ్య, డిప్యూటీ స్థపతి ఎం నాగేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్.శ్రీనివాసరావు, టెక్నికల్ అధికారి రవి, అసిస్టెంట్ ఇంజనీర్ మురళీమోహన్, ఆలయ ఈఓ ఉషశ్రీ, అసిస్టెంట్ స్థపతి సురేంద్ర పాల్గొన్నారు.

ఘనంగా రామిరెడ్డి జన్మదిన వేడుకలు



కావలి (జలదంకి): కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలోని ఆయన నివాసంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి రామిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు.

ఉచిత కుట్టుమెషీన్ల పంపిణీ



దుత్తలూరు: స్థానిక సీడ్స్ స్వచ్ఛంద సంస్థలో కుట్టు శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టుమెషీన్లను బుధవారం పంపిణీ చేశారు. కంప్యూటర్ కోర్సు నేర్చుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఎంపీడీఓ హనుమంతరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సీడ్స్ స్వచ్ఛంద సంస్థను మారుమూల ప్రాంతంలో ఏర్పాటు చేసి ఉచితంగా ఉపాధి శిక్షణలు అందించి పేద కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని అభివృద్ధి చేయడం హర్షణీయమన్నారు. సీడ్స్ ఇంపాక్ట్ వ్యవస్థాపకులు రామిరెడ్డి సబితారెడ్డి, సంస్థ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినానికి తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

ఆత్మకూరురూరల్: ఆత్మకూరులో మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలివెళ్లారు. పార్టీ మండలాధ్యక్షుడు చిట్టమూరు జితేంద్రనాగ్‌రెడ్డి, జెడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వల్లభనేని రాజేంద్ర, తదితరుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున బయలుదేరి వెళ్లారు. కొల్లి దొరస్వామినాయుడు, గడ్డం శ్రీనివాసులురెడ్డి, పెమ్మసాని శ్రీనివాసులునాయుడు, వాసిపల్లి లక్ష్మిరెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, , సర్పంచ్‌లు బొలిగర్ల వెంకటేశ్వర్లు, చెలిక రమాహరిబాబు, తదితరులు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

వరికుంటపాడు: ఉదయగిరిలో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి మండలంలోని అన్ని పంచాయతీల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివెళ్లారు. అలీఅహ్మద్, సిద్దయ్య, జక్కం శ్రీనివాసరెడ్డి, మధు, ఎర్రా ఓబయ్య, బొడ్డు వెంకటేశ్వర్‌రెడ్డి, మల్లికార్జున, ఆవులయ్య, చెంచిరెడ్డి, సిసింద్రీ, వెంకటరత్నం, ప్రభాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, తిరుపతయ్య, సుబ్బారెడ్డి, మాలకొండారెడ్డి,మురళి, తదితరులు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

కలిగిరి: ఉదయగిరిలో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి మండల జెడ్పీటీసీ సభ్యుడు


ఆత్మకూరు మండలం మహిమలూరు నుంచి తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలివెళ్లాయి. స్థానిక నాయకులు పాలూరు కొండారెడ్డి, ములకా శ్రీనివాసులురెడ్డి, బొల్లినేని వెంకట సత్యనారాయణ, రాధాకృష్ణారెడ్డి, హజరత్‌రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, రమణారెడ్డి, మహేష్‌రెడ్డి, ఇర్మియా, యాదగిరి, తిరుపాలు, వెంకటరత్నం, లక్ష్మినారాయణరెడ్డి, పద్మారెడ్డి, రవి, ఖాజామెయినుద్దీన్, తదితరులు ఉన్నారు.

దుత్తలూరు: ఉదయగిరిలో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి మండలానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మండలంలోని బ్రహ్మేశ్వరం నుంచి సర్పంచ్ మీసాల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఉదయగిరికి బయలుదేరివెళ్లారు. మాజీ సర్పంచ్ వల్లూరు వెంకటరెడ్డి, సూరె శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

రక్తదాన శిబిరం



కావలి(జలదంకి): కావలిలోని రెడ్‌క్రాస్ భవనంలో ఆద్వి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెజవాడ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. కావలి తహసీల్దార్ పీ శ్రావణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. తలసేమియాతో బాధపడుతున్న పిల్లల ప్రాణాలను కాపాడడానికి యువత స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఆద్వి ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ఫౌండేషన్ సభ్యులు జగదీష్, బాలాజీ, వెంకటేష్, సునీల్, శేఖర్, సుధాకర్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణపై కేసు నమోదు

ఉదయగిరి రూరల్: బోడబండ గ్రామంలో రెండు కుటుంబాల మధ్యన చోటుచేసుకున్న ఘర్షణపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కే ఇంద్రసేనారెడ్డి బుధవారం తెలిపారు. గ్రామానికి చెందిన బీ కావ్య కుమార్తె ప్రణీత తన బంధువైన ప్రశాంతి దగ్గరకు వెళ్లి వివాహ విషయం మాట్లాడింది. దీంతో రెండు కుటుంబాల మధ్యన వివాదం చోటుచేసుకుని ఘర్షణకు దారి తీసింది. ఈ ఘటనపై ఇరువర్గాల ఫిర్యాదు మేరకు 12 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బహుమతుల ప్రదానం

అనుమసముద్రంపేట: స్థానిక గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రంథాలయాధికారి శ్రీనివాసరాజు బుధవారం బహుమతులను ప్రదానం చేశారు. పేపర్‌క్రాఫ్ట్స్ తయారీ, కథలు చెప్పడంలో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు.

ఎరువుల యాజమాన్యంతో అధిక దిగుబడులు

ఉదయగిరి రూరల్: రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకుని అందుకనుగుణంగా పంటలను సాగుచేసి ఎరువులను వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని నెల్లూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త వినీత అన్నారు. మండలంలోని కృష్ణంపల్లిలో నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. భూసార పరీక్షలు, కొత్తరకం వంగడాలు, ఎరువుల యాజమాన్యం, పచ్చిరొట్టపైర్లపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త హరిసాధు, ఏఈఓ కే రాజశేఖరరెడ్డి,వీఏఏలు ఆసిఫా, పూజిత,స్రవంతి,రైతులు పాల్గొన్నారు.

సీతారామపురం : బసినేనిపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో శాస్త్రవేత్త నాగేశ్వరరావు పాల్గొన్నారు. భూసార పరీక్షల్లోని ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రసన్నరాజేష్, డాక్టర్ విజయకుమార్‌నాయక్ విత్తనోత్పత్తి, మినుము, పెసర సాగులో మెళుకువలు, మామిడి పంటలో పండుఈగ, తేనెమంచు పురుగులు యాజమాన్యంపై అవగాహన కల్పించారు.

వరికుంటపాడు: మండలంలోని జి.కొండారెడ్డిపల్లిలో


సీతారామపురంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ నాగేశ్వరరావు

నిర్వహించిన కార్యక్రమంలో కేవీకే విస్తరణ విభాగ శాస్త్రవేత్త ఎస్ లోకేష్ బాబు ప్రభుత్వ పథకాలు, కేవీకే రైతులు, యువత సంక్షేమ కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. నెల్లూరు వ్యవసాయ పరిశోధన స్థానం, సీనియర్ శాస్త్రవేత్త సీహెచ్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు అనువైన ఎన్ఎల్ఆర్-3648, ఎన్ఎల్ఆర్-3238 వరి రకాలపై అవగాహన కల్పించారు. జిల్లా వనరుల కేంద్రం ఏఓ చక్రవర్తి జీవన ఎరువుల ప్రాముఖ్యత, సమగ్ర కలుపు నివారణ, ఎరువులు, తెగుళ్ల యాజమాన్య పద్ధతులు వివరించారు. మండల వ్యవసాయ అధికారి రవికుమార్ పాల్గొన్నారు.

ఎన్ఎంయూఏ నిరసన

ఉదయగిరి: ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జోనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ సలాం, ఉదయగిరి డిపో అధ్యక్షుడు సీహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. ఉదయగిరి డిపో ఎదుట ఎన్ఎంయూఏకు చెందిన ఉద్యోగులు ఎర్రబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. డిపో గ్యారేజీలో పక్షపాత వైఖరి, పనిఒత్తి డిపై విచారణ చేపట్టాలని, బస్సు షెడ్యూల్ -3 కింద పెట్టినపుడు బాడీలోపల నీటితో శుభ్రం చేయాలని, కార్మికుల సిక్ లీవ్‌లకు జీతాలు ఇవ్వాలని కోరారు. నాయకులు ఏఎస్ శివకుమార్, శంకర్, జీవి.కుమార్, కాంతమ్మ, అల్లురాజు, శ్రీను, ఏడుకొండలు, సింగ్ తదితరులు పాల్గొన్నారు.